# కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఆర్ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్ ఆర్‌కే లక్ష్మి దంపతులు

**రామచంద్రపురం, ఆగస్టు 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం డివిజన్ 268 పరిధిలోని ప్రముఖ సామాజిక సేవా సంస్థ ఆర్ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్‌కే లక్ష్మి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కేసీఆర్‌కు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఆర్‌కే లక్ష్మి దంపతులకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని దీవించారు. సమాజ సేవలో ఆర్ఆర్‌కే ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటూ, ప్రజలకు నిరంతరం అండగా నిలవాలని వారికి



దిశానిర్దేశం చేశారు. అనంతరం రామచంద్రపురం డివిజన్ 268 పరిధిలోని తాజా రాజకీయ పరిస్థితులు, స్థానిక ప్రజా సమస్యలపై కేసీఆర్‌తో వారు చర్చించారు. డివిజన్ పరిధిలోని మౌలిక వసతులు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కా రం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడాలని కేసీఆర్ సూచిం చారు. ఈ సందర్భంగా ఆర్‌కే లక్ష్మి దంపతులు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, స్వరాష్ట్రాన్ని సాధించి, తెలంగాణను ప్రగతిపథంలో నడిపించిన దార్శనికుడు కేసీఆర్ ఆశీస్సులు తమ పెళ్లిరోజున అందుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో రామచంద్రపురం డివిజన్ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి, అలాగే ఆర్ఆర్‌కే ఫౌండేషన్ ద్వారా పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# ఎన్టీపీసీలో వ్యర్థాల వేరుచేసే విధానంపై అవగాహన సదస్సు




**రామగుండం,ఆగస్టు 30**

రామగుండం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో పనిచేస్తున్న వ్యర్థాల సేకరణ కార్మికులకు వ్యర్థాల వేర్పాటు, సురక్షిత నిర్వహణపై ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో ఎలా పారవేయాలో, సేకరణ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ సందర్భంగా నిపుణులు వివరించారు.తడి, పొడి వ్యర్థాలను ఇళ్ల వద్దనే (ప్రారంభ దశలోనే) వేరు చేయడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, పునర్వినియోగానికి (రీసైక్లింగ్) పనికివచ్చే పదార్థాలను సమర్థవంతంగా వాడుకోవచ్చని తెలిపారు. వ్యర్థాల సేకరణ, రవాణా సమయంలో కార్మికులు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన టౌన్‌షిప్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలని నిర్వాహకులు కోరారు.

# రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్న పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి





**రామచంద్రపురం ఆగస్టు 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

క్రీడలు చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి అన్నారు.రామచంద్రపురం మండల్ పరిధిలోని భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలో మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'తెలంగాణ రాష్ట్ర 45వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026' పోటీలు ఘనంగా జరిగాయి. కాటూరి శంకర్ రావు స్మారకార్థం అసోసియేషన్ అధ్యక్షులు కాటూరి శ్రీనివాస్ రావు, సంగమిత్రల ఆధ్వర్యంలో బాలురు, బాలికల విభాగాల్లో ఈ రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన బాలబాలికల క్రీడా నైపుణ్యం అభినందనీయ మన్నారు. క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ, పట్టుదలతో రాణించి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు కాటూరి శ్రీనివాస్ రావు, కార్యదర్శి వై. రామారావు, పారిశ్రామికవేత్త రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, భాస్కర్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షులు బాలయ్య, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టీపీసీలో వ్యర్థాల నిర్వహణపై అవగాహన




**రామగుండం : ఆగస్టు30**

ఎన్టీపీసీ రామగుండం పర్యావరణ నిర్వహణ విభాగం (ఈ ఎం జీ) ఆధ్వర్యంలో టౌన్‌షిప్ వ్యర్థాల సేకరణ కార్మికులకు వ్యర్థాల వేరు చేయడంపై ఆదివారం ఎన్టీపీసీ టౌన్ షిప్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యర్థాలను మూలస్థాయిలోనే సక్రమంగా వేరు చేయడం, సురక్షితంగా నిర్వహించడం, శాస్త్రీయ పద్ధతిలో పారవేయడం వంటి ముఖ్యమైన అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. వ్యర్థాల సేకరణ, రవాణా సమయంలో సైతం తడి, పొడి వ్యర్థాల విభజనను ఖచ్చితంగా కొనసాగించాలని, పునర్వినియోగానికి అనువైన వ్యర్థాలను రీసైక్లింగ్ కేంద్రాలకు తరలించాలని సూచించారు.

**వేస్ట్ టు వ్యాల్యూ' కార్యక్రమానికి విశేష స్పందన**

అనంతరం ఈ ఎం జీ విభాగం, గౌతమి నగర్‌లోని డి ఆర్ సి సి(డ్రై వేస్ట్ రీసోర్స్ కలెక్షన్ సెంటర్) సహకారంతో టౌన్‌షిప్ నివాసితుల కోసం 'వేస్ట్ టు వ్యాల్యూ -- ఎర్న్ ఫ్రమ్ వేస్ట్' ప్రోగ్రామ్‌ను చేపట్టింది. ఈ కార్యక్రమంలో నివాసితులు స్వచ్ఛందంగా పాల్గొని ఇళ్లలో వేరు చేసిన పేపర్, కార్డ్‌బోర్డ్, ప్లాస్టిక్, ఇనుము, ఇతర లోహాలు, గాజు వంటి పొడి వ్యర్థాలను రీసైక్లింగ్ కోసం అందించారు.వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేయడం వల్ల పర్యావరణానికి జరిగే మేలుతో పాటు పునర్వినియోగ వ్యర్థాలకు ఆర్థిక విలువ కూడా లభిస్తుందని నిర్వాహకులు వివరించారు. బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన, వ్యర్థ రహిత టౌన్‌షిప్ నిర్మాణానికి ఎన్టీపీసీ నిరంతరం కట్టుబడి ఉంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఓనం వేడుకలు

**- హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి**







**రామచంద్రాపురం, ఆగస్టు 30:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలు సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. రామచంద్రాపురంలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనం సంబరాలు అట్టహాసంగా సాగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేరళ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఓనం పండుగను స్థానిక ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. విభిన్న సంస్కృతుల సమ్మేళనంగా ఉన్న పటాన్‌చెరు ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు సామరస్యంతో జీవిస్తున్నారని కొనియాడారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులకు, మలయాళీ ప్రజలకు ఓనం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అనిల్ కుమార్, నారాయణన్, వినోద్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్ మరియు అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హలోమాల చలో సెక్రటేరియట్ ని విజయవంతం చేయండి..

**- మాల మహానాడు నాయకుడు అల్లిబిల్లి మహేందర్**

**శేరిలింగంపల్లి : ప్రతినిధి శ్రవణ్ కుమార్ ఆగస్టు 30**

) ఈనెల 31న జరుగనున్న "హలో మాల చలో సెక్రటేరియట్ "కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మాల మహానాడు నాయకుడు డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ గవర్నమెంట్ ఉత్సవాల కమిటీ కో -చైర్మన్, జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమంలో, విద్యా,ఉద్యోగ రంగంలో మాలలకు జరుగుతున్న టువంటి అన్యాయాన్ని నివారించేశీదుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ , జాతీయ మాల మహానాడు తెలంగాణ అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 31 తేదీన హలోమాల చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి మాల కుటుంబం నుండి విద్యార్థులు,యువకులు, పెద్దలు, అందరూ స్వచ్ఛందంగా బయటికి వచ్చి ఈ యొక్క కార్యక్రమంలో, పాల్గొని విజయవంతం చేసి మాలల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.




# పాపన్నపేటలో దోమల దండయాత్ర.. విషజ్వరాలతో విలవిల!

**-వర్షాకాలంలో పెరిగిన పారిశుధ్య సమస్యలు.. నిలిచిన వర్షపు నీరు, పిచ్చిమొక్కలతో దోమలకు ఆవాసాలు**

**పాపన్నపేట,ఆగస్టు,30, మెదక్ టుడే న్యూస్:**

వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి పాపన్నపేట గ్రామంలో దోమల బెడద తీవ్రంగా పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో పాటు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయి పారిశుధ్య సమస్యలు నెలకొన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందడంతో పలువురు గ్రామస్తులు జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ప్రమాదం ఉండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.పారిశుధ్య చర్యలు ఎక్కడ?మురికి కాలువలను



ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, నిల్వ నీటిని తొలగించడం, పిచ్చిమొక్కలను తొలగించడం, దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.అవసరమైన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అధికారులు స్పందించి..గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని ప్రజల కోరుకుంటున్నారు.విషజ్వరాల వ్యాప్తికి ముందే అప్రమత్తమై గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని, నిల్వ నీటి ప్రాంతాలను గుర్తించి వెంటనే తొలగించాలని పాపన్నపేట గ్రామస్తులు కోరుతున్నారు.సంబం ధిత అధికారులు తక్షణమే స్పందించి దోమల నియంత్రణ, పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

